01ATP02F_01ATP02F.qxd 02-01-2025 PM 11:10 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 03 జనవరి 2025 పేజీలు : 04


# అనంతలో 4న 10వేల మందితో సామూహిక హనుమాన్ ఛాలిసా పారాయణం

- పెద్దన ఎత్తున విద్యార్థులు పాల్గొనే విధంగా కార్యక్రమం
- ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో ఏర్పాట్లు



ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఏర్పాట్లు చేస్తున్న దృశ్యాలు

**అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఈ నెల 4వ తేదిన ఉదయం 10 గంటలకు 10వేల మందితో సామూహిక హనుమాన్ ఛాలీస్ పారాయణం కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హనుమాన్ ఛాలీసా పారాయణ సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అనంతపురం నగర ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కువ మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా కార్యక్రమాన్ని రూపొందించారు. హనుమాన్ ఛాలీసా పారాయణ సమితి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి వడియం పేటలోని అభయాంజినేయస్వామి దేవాలయం వ్యవస్థాపకులు ప్రబోదస్వామి, సుంకు వేణుగోపాల్, ఆకుల రాఘవేంద్ర, హర్ష జయన్, ఇంజినీరింగ్ వపన్‌కుమార్, రిటైర్డ్ టీచర్ వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమం విజయవంతానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హంపి స్వామిజీ విద్యారంగ భారతి, మంత్రాలయం స్వామిజీ సుదేంధ్ర తీర్థ, భగవత వ్యవస్థాపకులు ఎల్‌వి.గంగాధర్‌శాస్త్రి, తదితరులు హాజరవుతున్నారు. 4వ తేదిన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 10వేల మందితో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆరు వేల మంది స్కూల్ పిల్లలు, ముఖ్యంగా 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులు పాల్గొనే విధంగా నిర్వాహకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా స్కూళ్లకు సంబంధించి బ్యాడ్జీలను సైతం ఇచ్చారు. గత కొన్ని రోజులుగా అనంతపురం నగరంలో 60 పాఠశాలల్లో ప్రతి మంగళవారం ఉదయం 6:30 గంటలకు ఆసక్తి ఉన్న విద్యార్థులతో హనుమాన్ ఛాలీసా పారాయణం నిర్వహిస్తూ వచ్చామని నిర్వాహకులు తెలిపారు. 10వేల మందితో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆరు వేల మంది విద్యార్థులు కాగా మిగతా 4వేల మంది అనంతపురం నగరంలోని వివిధ ఆలయాలకు చెందిన ప్రతినిధులు, భక్తులు హాజరవుతారన్నారు.

# పేదరికంలో పుట్టడంలో తప్పు కాదు.. పేదరికంలో చావడం తప్పు

- కసిగా పట్టుదలగా చదివితే మంచి స్థానానికి ఎదుగుతారు - 100కి 3.. 5 మార్కులు తెచ్చుకోవడానికా.. మీరు పాఠశాలకు కళాశాలలకు వచ్చేది - ఉన్నవారికి, కన్న తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి - ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

**అగళి, జనవరి 2 ప్రభాతవార్త**

గురువారం అత్యవసరంగా విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఏర్పాటు చేయించారు. గత రెండు రోజుల క్రితం ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసినప్పుడు ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థుల పరీక్షలను నిషితంగా పరిశీలించగా 5..10..3.. మార్కులు వచ్చినందుకు ప్రజా ప్రతినిధులు బాధపడి, పాఠశాలలో విద్యార్థులు ఈ విధంగా చదువుతుండటం, ఇలా తక్కువ మార్కులు తెచ్చుకోవడంతో తల్లిదండ్రులతో విద్యార్థులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదరికంలో పుట్టడం తప్పుకాదు కానీ పేదరికంలో చనిపోవడం తప్పని అన్నారు. పేరెంట్స్ మీటింగ్‌కు సైతం వందలాది మంది విద్యార్థులు గైర్హాజరు అవడం పట్ల రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. నేడు ఉమ్మడి రాష్ట్రంలో జడ్పి చైర్మన్‌గాఉన్నప్పుడు ఎన్నో పాఠశాలలను తనిఖీ చేశానని, 540 మంది విద్యార్థులకుగాను 141 మంది పాఠశాలకు, కళాశాలకు డుమ్మా కొట్టడం ఇప్పుడే చూస్తున్నానని అవాక్కయ్యారు. కసి పట్టుదల ఉంటే అనుకున్నది ఏదైనా సాధించవచ్చని ఎమ్మెల్యే రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు అన్నారు. తల్లిదండ్రులు కూలీ నాలీ చేసి మిమ్మల్ని పాఠశాలకు, కళాశాలకు పంపించడం మీరు ఇలా మార్కులు తీసుకోవడానికా అని విద్యార్థులకు హిత బోధ చేశారు. కష్టపడి చదివి, కన్న తల్లిదండ్రులకు, ఉన్న ఊరికి ఉన్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాల్సిన అవసరం, విద్యార్థులపై ఉందని, ప్రజా ప్రతినిధులపై ఉందని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ గుండుమల అన్నారు. బాగా చదువుకోని యెడల విద్యార్థులు, ఏ టైలరింగ్, ఏ డ్రైవింగ్, ఏ అప్పడాల తయారీ నేర్చుకుని ఉపాధి పొందాలన్నారు. ఇలా 10 లోపు మార్కులు తీసుకుని భవిష్యత్తును ఎందుకు నాశనం చేసుకుంటున్నారని విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థుల తల్లిదండ్రులుకూడా విద్యార్థులను పాఠశాలకు కళాశాలకు పంపి చేతులు దులుపుకోవడం కాదు, నెలకోసారి తమ పిల్లలు ఎలా చదువుకుంటున్నారు..మార్కులు ఎలా వస్తున్నాయి.. అసలు పాఠశాలకు, కళాశాలకు వస్తున్నారా లేదా అని నెలకోసారైనా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. పాఠశాలకు, కళాశాలకు వస్తున్నది టైంపాస్ చేసుకోవడానికి కాదని, ఫోన్‌లో గేములాడటానికి కాదని హెచ్చరించారు. మీరు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకునే వరకు మళ్లీ..మళ్లీ.. మీ ఆదర్శ పాఠశాలకు వస్తుంటామని ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు అన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు సైతం బాధ్యతయుతంగా వ్యవహరించాలని, కేవలం జీతం తీసుకోవడానికి కాదు, విద్యార్థులను బాగు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు తక్కువ మార్కులు రావడానికి ప్రాథమిక పాఠశాలలో పునాది లేకపోవడం కూడా ఒక కారణం అని అభిప్రాయ పడ్డారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, ప్రిన్సిపాల్ జాఫర్, ఎంఈఓ భాస్కర్, చంద్రశేఖర్‌నాయుడు, కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపిపి బసవరాజు, కోడిపల్లి రమేష్, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కెంచు యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి జయరామ్, కోడిపల్లి రమేష్, భూతరాజు, షౌకతలి, నరసింహమూర్తి, రంగ, హనుమంతరాయ, మాజీ ఎంపిపి నరసింహప్ప, పాండురంగప్ప, తిప్పేస్వామి, దాసప్ప, సర్పంచు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చాలా ఏళ్లుగా అధ్వానంగా ఉన్న రోడ్లకు ఇప్పుడే మోక్షం వచ్చింది

- సీఎం చంద్రబాబు గ్రామాల అభివృద్ధికి ప్రధాన్యత ఇస్తున్నారు - రోడ్డు పనులు పరిశీలనలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- పనులు నాణ్యతగా ఉండాలని ఆదేశించిన ఎమ్మెల్యే సునీత - వ్యవసాయ క్షేత్రంలో కొబ్బరి తోటను పరిశీలించిన సునీత





వేయించిన రోడ్డును చూపుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, కొబ్బరి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, జనవరి 2 ప్రభాతవార్త**

చాలా ఏళ్లు అద్వానంగా ఉన్న రోడ్లకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత మాత్రమే మోక్షం వచ్చిందని, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయితీ పరిధిలోని ఎగువపల్లి (కొత్తగెరి) గ్రామంలో బస్టాండ్‌సెంటర్‌నుంచి కర్ణాటక సరిహద్దు వరకు 30 లక్షలతో నిర్మించిన బిటి రోడ్డును ఆమెపరిశీలించారు. చాలాఏళ్లుగా ఈరోడ్డు అధ్వానంగాఉన్నప్పటికీ వైసీపీప్రభుత్వంలో పట్టించుకోలేదు. ఎమ్మెల్యేసునీత అధికారంలోకి వచ్చిన వెంటనే ఈరోడ్డుకు మోక్షంవచ్చింది. 1 కిలోమీటర్ మేర రోడ్డునువేయించారు. ప్రస్తుతంరోడ్డు పనులు పూర్తయ్యాయి. రోడ్డునాణ్యతను ఆమె పరిశీలించారు. అలాగే రామగిరి మండలం నసనకోట పంచాయితీ వెంకటాపురంలో 60 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లను కూడా పరిశీలించారు. పనులు నాణ్యతతో రాజీ పడవద్దని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో రోడ్లకు మోక్షం వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, గ్రామాల అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మరోవైపు కనగానపల్లి మండలం నరసంపల్లి వ్యవసాయ క్షేత్రంలో ఆమె చీనీ, కొబ్బరి పంటలను పరిశీలించారు. దిగుబడి భారీగా రావడంతో ఎమ్మెల్యే సునీత హర్షం వ్యక్తం చేశారు.

# వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్





వార్త నూతన క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దంపతులు , వార్త నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెసి

**అనంతపురం న్యూటౌన్, జనవరి 2 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కలెక్టర్ డా.వి.వినోద్‌కుమార్ దంపతులు గురువారం తన క్యాంపు కార్యాలయంలో 2025 నూతన సంవత్సరం వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. అదే విధంగా వార్త రిపోర్టర్ మల్లేష్‌ను అభినందించి వార్త యాజమాన్యంకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా వార్త రిపోర్టర్ కూడా వార్త క్యాలెండర్లను జిల్లా కలెక్టర్ దంపతులకు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, జిల్లా రెవెన్యూ అధికారి మలోల, సోషల్ వెల్ఫేర్ డిడి ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారి రామాంజినేయులు, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీం బాషా, ఏపిడి సుధాకర్‌రెడ్డి, డిఇఓ ప్రసాద్‌బాబుతోపాటు ఆయా శాఖల ఉద్యోగులకు వార్త క్యాలెండర్లను అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, పోలీసులపై విరుచుకుపడ్డ తాడిపత్రి మునిసిపల్ చైర్మెన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

- సినీనటి మాధవి నీక్యారెక్టర్ ఏమిటో తెలుసుకో ? - జగన్ రెడ్డి మేలు మంచోడు
- బస్సులు ఆపించాడు అంతే ఇప్పుడు బస్సులనే కాల్చారు - చేత కాదు కాబట్టి సుమోటోగా పోలీసులు కేసు నమోదు చేశారు - జెసి ప్రభాకర్ రెడ్డి ధ్వజం



విలేకరులతో మాట్లాడుతున్న జేసి ప్రభాకర్ రెడ్డి



అనంతపురం లో షెడ్డులో కాలిపోతున్న దివాకర్ ట్రావెల్స్ బస్సులు

**అనంతపురం, జనవరి 2, (ప్రభాతవార్త బ్యూరో)**

జిల్లాలోని తాడిపత్రి పట్టణంలో కేవలం మహిళలకోసం ప్రత్యేకంగా డిసెంబర్ 31 రాత్రి నేను నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల కార్యక్రమాలపై విమర్శలు చేసిన ఆర్ఎస్ఎస్,బిజెపి, వీహెచ్పీ నాయకులపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి విరుచుకు పడ్డారు. ఈ కార్యక్రమం పై విమర్శలు చేసిన ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి నాయకులు థర్డ్ జెండర్ కంటే ఇంకా తగ్గు నాకొడుకులంటూ జెసి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోఆర్టీసీ బస్టాండ్ సమీపంలోదివాకర్‌ట్రావెల్స్ షెడ్‌లో ఉన్న రెండు దివాకర్ ట్రావెల్స్ బస్సులు బుధవారం రాత్రి ఒకటోతేదీ అగ్నికి ఆహుతి అయ్యింది.. ఈ సంఘటనకుగల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.. ఈ నేపథ్యంలో గురువారం తాడపత్రిలో తన స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సినీనటి మాధవి లత కు తాడిపత్రి గురించి ఏం తెలుసు అని ఆమె దుస్తులు లేకుండా ఫోటోలు విడుదల చేస్తాదని ఆయన ఆరోపించారు..ఇక అనంతపురంలో తన బస్సులు పథకం ప్రకారం దగ్ధం చేసినా పోలీసులు షార్ట్ సర్క్యూట్ అంటూ కేసు నమోదు చేయడంపై జేసీ పోలీసుల తీరుపై తప్పుబట్టారు. పోలీసులకు చేతకాదు కాబట్టే నేను ఫిర్యాదు చేయలేదు, మీకు చేతనైతే సుమోటోగా కేసు నమోదు చేసి నా బస్సులు పథకం ప్రకారం నిప్పంటించిన వారిపై చర్యలు తీసుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారు. పోలీసుల పై నాకు నమ్మకంలేదు, మీకునిందితులు ఎవరో పట్టుకునేకి చేతకాదు కాబట్టే షార్ట్ సర్క్యూట్ అంటూ కేసు నమోదు చేశారు అని తీవ్ర విమర్శలు చేశారు.. వైసిపి ప్రభుత్వంలో 450కోట్లు డబ్బులు పోగొట్టు కున్నానని, ఇప్పుడు రెండు బస్సులు అంటిస్తే ఏమి అవుతుందంటూ జెసి అన్నారు. వీరి కంటే వైఎస్‌జగన్ చాలామేలని, జగన్ తన ప్రభుత్వంలో కేవలం బస్సులు మాత్రమే నిలబెట్టా డని , మీ బిజెపి ప్రభుత్వంలో నాబస్సులు తగలబెట్టిచారని జెసి సంచలన ఆరోపణలు చేశారు. తాడపత్రి ప్రాంతంలో పురాతన దేవాలయం దేవాలయాలను కాపాడం చేతకాదు గాని అనవసర చర్యలకు పాల్పడుతుంటారని బిజెపి , అనుబంధ సంఘాలను జేసీ ప్రభాకర్ రెడ్డి విమర్శించారు.. జెసి పార్కులో నిర్వహించిన న్యూ ఇయర్ వేడుకల్లో ముస్లిం మహిళలు వచ్చినప్పుడు కొంతమంది హిజాబ్ తీయాలని పేర్కొనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అనంత మిత్ర మున్సిపాలిటీ సమస్యలపై ఫోన్ ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 2 ప్రభాతవార్త**

అనంతపురం రేడియోస్టేషన్‌లో గురువారం ఉదయం ఆకాశవాణి ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని మున్సిపాలిటీ సమస్యలు అంశంపై మున్సిపాలిటీ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సూచనలు, సలహాలు అందచేశారు. ఇందులో భాగంగా రాప్తాడు మండలం బొమ్మేపర్తి పంచాయతీకి చెందిన ఇస్సాంరెడ్డి మాట్లాడుతూ ముగ్గురికి కలిపి ఒక నట్రాన్స్‌ఫార్మర్ త్రీపేస్ కరెంట్ సౌకర్యం కొరకు అనుమతులు లభించినా ఇంత వరకు పనులు మొదలు పెట్టలేదన్నారు. పంచాయతీలో వీధిలైట్లు పగలు కూడా వెలుగుతున్నాయని దీనిపై దృష్టి పెట్టి విద్యుత్ దుర్వినియోగం కాకుండాల చూడాలని తెలిపారు. ఇందుకు కలెక్టర్ సమాధానం ఇస్తూ గతంలో కూడా అనంత మిత్ర ప్రోగ్రాం ద్వారా రైతులు మా దృష్టికి తీసుకారవడం జరిగిందని ఈ విషయమై మీరు ఫోన్ ద్వారా అడిగారు కావునా మీకు ప్రాధాన్యత ఇస్తూ మీ ప్రాంతంలో మొదటిగా వేసేందుకు కృషి చేస్తామన్నారు. వీధి దీపాలకు సంబంధించి పంచాయతీ సెక్రటరీ ద్వారా విషయం తెలుసుకుని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ అనంతపురం నగరం రామచంద్రనగర్‌లోని ఛత్రపతి శివాజీ నగర్‌లోని మున్సిపల్ స్కూల్‌కు చెందిన ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరు కావడంలేదని ఈ విషయమై డిఇఒ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ అందరు ఉపాధ్యాయులు అలాగే వున్నారు ఒక్కరే అలా వున్నారా అని అడిగారు. ఒక్కొక్క రోజు ఒక ఉపాధ్యాయుడు మాత్రమే హాజరవుతున్నారని తెలిపారు. వెంటనే కలెక్టర్ స్పందిస్తూ మున్సిపల్ కమీషనర్‌ను సంబంధిత పాఠశాలకు వెళ్లి తనిఖీ చేసి నివేదిక జిల్లా విద్యాశాఖ అధికారికి సమర్పించాలని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిశీలిస్తామని సిలబస్ కూడా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. లలిత నగర్‌కు చెందిన శారదా మాట్లాడుతూ బళ్లారి బైపాస్ నుండి టవర్‌క్లాక్ వరకు ఏర్పాటు చేసిన ఫ్లైఓవర్ వద్ద పరిశుభ్రత లేదని, అలాగే లలిత నగర్‌లో దాదాపు 200 ఇళ్లు వున్నాయని మాకు రోడ్డు, తాగునీటి సౌకర్యం కల్పించాలని వీధిదీపాలు, డ్రైనేజి సక్రమంగా లేవని తెలిపారు. సమస్యలకు సంబంధించి లలితా నగర్‌లో మున్సిపల్ అధికారులు పర్యటించడం జరుగుతుందని వారు మీకు కూడా ఫోన్ చేయడం జరుగుతుందని మీరు దగ్గరుండి సమస్యలు తెలియచేస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. యాడికి పంచాయతీకి చెందిన గురుమూర్తి మాట్లాడుతూ పంచాయతీలో డ్రైనేజీ, రోడ్డు సమస్య వుందని దీనిని పరిష్కరించే విధండా చూడాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబందిత ఎంపిడిఒ పంచాయతీ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతపురం నగరంకు చెందిన నరసింహారెడ్డి మాట్లాడుతూ నగరంలో ముఖ్యమైన ప్రాంతాల్లో సులభకాంప్లెక్స్‌లు సక్రమంగా ఏర్పాటు చేసే విధంగా చూడాలని అలాగే కొత్తగా కొన్ని ఏర్పాటు చేసే విధంగా చూడాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ సులభ్‌కాంప్లెక్స్ సేవలను సక్రమంగా నిర్వర్తించేందుకు కొత్తవి ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ విశ్వనాథ్, అనంతపురం మున్సిపల్ కమీషనర్ ఇన్‌చార్జ్ రామలింగేశ్వర్, డైరెక్టర్ ఆకాశవాణి అనంతపురం నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# రైల్వే సమస్యలు పరిష్కరిస్తా : 5న రైల్వే మంత్రి రాక

- హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి




మాట్లాడుతున్న హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి

**పెనుకొండ జనవరి 2 ప్రభాతవార్త**

హిందూపురం పార్లమెంటు పరిధిలోని రైల్వే స్టేషన్ లోనూ రహదారులపై నెలకొన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి తెలిపారు గురువారం పట్టణంలోని పార్టీ కార్యా లయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. పార్లమెంటు పరిధిలో నెలకొన్న పలు సమస్యల పట్ల కేంద్ర రైల్వే మంత్రితో మాట్లాడటం జరిగిం దన్నారు కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి పలు సమస్యలు పరి ష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు కేంద్ర రైల్వేమంత్రి కూడా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారన్నారు ఈనెల 5వ తేదీన కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి సోమన్న పెనుకొండకు విచ్చేయనున్నారు పట్టణ సమీపంలో నిర్మించిన రైల్వే బ్రిడ్జిని ప్రారంభిస్తారు అన్నారు 2019లో 25 కోట్ల రూపాయలతో బ్రిడ్జి మంజూరు కాగా గత పాలనలో నత్త నడకన బ్రిడ్జి పూర్తి కావడం జరిగిందన్నారు అదేవిధంగా 2015 చాకర్లపల్లి వద్ద బ్రిడ్జి మంజూరు కాగా రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద నిధులు మంజూరు చేయకపో వడంతో వర్ధంతరంగా ఆగిపోవడం జరిగిందన్నారు. ఈ బ్రిడ్జి విషయమై కేంద్రమంత్రి దృష్టికి తీసుకు వెళ్లగా పూర్తి కేంద్రప్రభుత్వాన్ని నిధులతోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చా రన్నారు అదేవిధంగా నాగ సముద్రం, పెద్ద చెరువు కట్ట ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర పై ఓవర్ బ్రిడ్జిలు అవసరం ఉందన్నారు అదేవి ధంగా పెను గొండ హిందూ పురం వంటి రైల్వే స్టేషన్లో ఆధునీక రించడం జరుగుతుందన్నారు పార్లమెంటు పరిధిలో రైల్వే శాఖ లో ఏ సమస్య ఉన్న పరి ష్కారానికి కృషి చేస్తానన్నారు రైల్వే స్టేషన్లు బ్రిడ్జిల్లా నిర్మాణం పట్ల కేంద్ర రైల్వే శాఖ సుముఖంగా ఉందన్నారు బసవ, కుర్లా ఎక్స్‌ప్రెస్ రైలును పెనుకొండ రైల్వే స్టేషన్‌లో ఆపేందుకు మంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు అంతకుముందు ఆయన సౌత్ సెంట్రల్ రైల్వే సౌత్ వెస్ట్రన్ రైల్వే అధికారులతో సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

## విద్యార్థులలో దేశ భక్తి, దైవభక్తి, పరోపకారం, క్రమశిక్షణ, పెంపొందించడానికి కృషి చేయండి



ఉపాధ్యాయులకు శిక్షణ అనంతరం

శెట్టూరు, జనవరి 2 ప్రభాతవార్త

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా విద్యాశాధికారి/డిస్ట్రిక్ట్ చీఫ్ కమిషనర్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలోని 37 పియం శ్రీపాఠశాలలో ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు తేదీ 26.12.2024 నుంచి 01.01.2025 వరకు ప్రత్యేకంగా కురుగుంటలోని సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఏడు రోజుల బేసిక్ కోర్స్ ఫర్ స్కౌట్ మాస్టర్స్ అండ్ గైడ్ కెప్టెన్స్ కోర్స్ నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హ్యాజరై డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డిస్టిక్ సోషల్ వెల్ఫేర్ స్కూల్ కోఆర్డినేటర్ ఉదయ్‌శ్రీలు మాట్లాడుతూ.. ప్రస్తుతం విద్యార్థులలో క్రమశిక్షణ, పరోపకారం, సోదర భావం పెంపొందించడానికి భారత్‌స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ కార్యక్రమం ఎంతో తోడ్పడుతుందని కావున ప్రతి పాఠశాలలో యూనిట్ ఏర్పాటు చేసుకోవాలని సక్రమంగా వారంలో ఒకరోజు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భారత్‌స్కౌట్స్ అండ్ గైడ్స్ అనంతపురం జిల్లా అసోషియేషన్ జిల్లా కార్యదర్శి బి.బొమ్మయ్య మాట్లాడుతూ.. శిక్షణ పూర్తి చేసుకున్న వారు వారివారి పాఠశాలలో స్కౌట్ మాస్టర్ స్ 32 మంది బాలురకు, గైడ్ క్యాటన్స్ 32 మంది బాలికలకు ఎంపిక చేసుకుని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత, స్టేట్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ యం.ఉమాపతి, డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కమిషనర్ స్కౌట్స్ బి.విజయ్‌కుమార్, డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ కమిషనర్ గైడ్స్ పి.ఆదిలక్ష్మిభాయ్, డిస్ట్రిక్ట్ ట్రెజరర్ యం.హిమగిరి వరప్రసాద్, ఎఎస్‌ఒసి సి.నాగరాజు, శిక్షణ కార్యక్రమంకు కౌన్సిలర్స్ రామాంజినేయులు, భాస్కర్, శ్రీనివాస్‌రావు, పెద్దన్న, ఆంజినేయులు, చంద్రశేఖర్, ప్రభావతి, కమలాక్షి, రాధిక, వ్యవహరించడం జరిగింది. చివరి రోజున సర్వమత ధర్మ ప్రార్థన కార్యక్రమం నిర్వహించి కోర్సును ముగించారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా చింతర్లపల్లి నాగరాజ్‌యాదవ్

శెట్టూరు, జనవరి 2 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ శెట్టూరు మండల అధ్యక్షులు చింతర్లపల్లి నాగరాజ్‌యాదవ్

భారతీయ జనతా పార్టీ జాజతీయ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, జిల్లా పార్టీ సూచనల మేరకు నేడు జరిగిన భారతీయ జనతా పార్టీ శెట్టూరు మండల అధ్యక్ష ఎన్నికల్లో ఆర్ఓ గంగాధర సమక్షంలో చింతర్లపల్లి గ్రామ నాగరాజ్‌యాదవ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బంగారు మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ముప్పురి దేవరాజు, సోషియల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ నగేష్, సీనియర్ నాయకులు నంజుండరావు, శెట్టూరు మాజీ మండల అధ్యక్షులు, వెంకటరమణ స్వామి, కుందుర్పి మాజీ మండల అధ్యక్షులు వెంకటేష్, బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు రామదాసు, కరేగౌడ్, కళ్యాణదుర్గం పట్టణ అధ్యక్షుడు సునీల్ నాయకులు మహేష్, దోనతిమ్మప్ప పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షులుగా శ్రీ గుడిసె పాతన్న

బ్రహ్మసముద్రం జనవరి 2 ప్రభాతవార్త



మండల అధ్యక్షున్ని సన్మానిస్తున్న బిజెపి నాయకులు

మండల కేంద్రంలో గురువారం జిల్లా తాలూకా బిజెపి నాయకులు బీజేపీ మండల కమిటీ అధ్వర్యంలో గుడిసె పాతన్న ను బిజెపి మండల అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు ఈ ఎన్నికకు సహకరించిన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గుడిసె దేవానంద్ ,బీజేపీ జిల్లా అధ్యక్షులకు శ్రీ సందిరెడ్డి శ్రీనివాసులు గారికి ,ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శాంతకుమార్ అసెంబ్లీ కన్వీనర్ దేవరాజు సీనియర్‌నాయకులు అంజినేయులు టీ.రామదాస్ బూత్ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ నాకుఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ అభిరుద్ధి చేస్తానని క్రమశిక్షణ కార్యకర్తగా జీవితాంతం ఉంటానని తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలోపార్టీ సంస్థాగత ఎన్నికల అధికారి ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ముప్పూరి దేవరాజు, అసెంబ్లీ కోకన్వీనర్ గంగాధర్ ఆంజనేయులు, మాజీ మండలాధ్యక్షుడు రాందాస్, కరే గౌడు, సెట్టూరు మండల అధ్యక్షుడు నాగరాజు యాదవ్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం చేసి కాపర్ వైర్ దొంగలించిన దుండగులు

కళ్యాణదుర్గం రూరల్ జనవరి 2 ప్రభాతవార్త



జగనన్న కాలనీలో ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం చేసి అందులోని కాపర్ వైర్ ను ఎత్తుకెళ్లిన దృశ్యం

మండల ఎర్రిది లోని గుబనపల్లి లేఔట్‌లో ఉన్న జగనన్న కాలనీలో బుధవారంరాత్రి దుండగులు ట్రాన్స్ఫారం ని ధ్వంసం చేసి అందులోని కాపర్ వైర్‌నీ దొంగలించారు విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులకు ట్రాన్స్ఫా ర్మర్‌నీ పరిశీలించారు కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని ట్రాన్స్ఫా ర్మర్లు దొంగలను పట్టుకోవడం పోలీసులకు పెద్ద సమస్యగా మారింది అంతు చిక్కని రీతిలో ట్రాన్స్ఫార్మర్ల ముఠా పోలీసులకు సవాల్ విసురుతున్నారు ట్రాన్స్ఫార్మర్ల దొంగలను త్వరగా పట్టుకోవాలని ప్రజలు వాపోతున్నారు.

## 8న సమావేశాన్ని విజయవంతం చేయండి

అగళి, జనవరి 2 ప్రభాతవార్త

ఈ నెల 8వ తేది మడకశిరలో జరిగే అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఏర్పాటు చేసే సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు కోరారు. మాదిగ సోదరులంతా ప్రత్యేకంగా ఎమ్మెల్యేతో సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు.

## బాల్య వివాహాలపై విద్యార్థినీలకు అవగాహన...



విద్యార్థినీలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి

డి.హీరేహాళ్, జనవరి 02 ప్రభాతవార్త:

బాల్య వివాహాలు చేయడం, చేసుకోవడం చట్టరిత్యానేరమని, బాల్య వివాహాల వల్ల అనేక అనార్థలు సంభవిస్తాయని, బాల్య వివామాలను ప్రోత్సహించరాదని ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి విద్యార్థినీలకు అవగాహన పరించారు. గురువారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని జ్యోతిబా పూల గురుకుల పాఠశాలలో ఆయన విద్యార్థినీలకు అవగాహన సదస్సు నిర్వహించి బాల్య వివాహాలు, మారకద్రవ్యాలు ఉపయోగించడం, సైబర్ క్రైమ్ అంశాలపై విద్యార్థినీలను చైతన్యపరిచారు. డి.హీరేహాళ్ మండలం కర్ణాటక సరిహద్దున ఉన్నందున బాల్య వివాహాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయని, తల్లిదండ్రులు బాల్య వివాహాలకు పాల్పడితే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, చదువుకోవాల్సిన వయస్సులో బాల్య వివాహాలు చేయడం నేరమని ఆయన విద్యార్థినీలకు సూచించారు. అనంతరం మారకద్రవ్యాలు వాడకం వల్ల విద్యార్థులు విద్యకు దూరమై చెడుఅలవాట్లకు దగ్గరవుతారని, వీటి విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, అలాంటి వాటిని ఎవరైనా ప్రోత్సహిస్తే తక్షణం తమకు తెలియజేయాలని ఆయన తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం ప్రస్తుత పరిస్థితుల్లో పలువురు నేరగాళ్ల తమకు అనుకూలంగా మలుచుకొంటూ వివిధ రకాల సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని విద్యార్థులు ఈ విషయాలను తమ తల్లిదండ్రులకు, మిత్రులకు తెలియజేస్తూ జాగృతి పరచాలని ఆయన ఈ సందర్భంగా వారికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన గురుకుల పాఠశాలలో విద్యార్థినుల సౌకర్యాలతో పాటు ఆహార నిలువలు బియ్యం, అరిపండ్లు తదితర సరుకులను పరిశీలించి విద్యార్థినీలకు మెను ప్రకారం అందిస్తున్నారా లేదా అని ఆరా తీసి మంచి ఆహారం అందించాలని ఆయన సిబ్బందికి సూచించారు.

## ఆర్ఎంపీ డాక్టర్ వైద్యం వికటించి మహిళ మృతి

### అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బంధువుల రోదన

బ్రహ్మ సముద్రం.జనవరి.2. ప్రభాతవార్త



మృతి చెందిన జ్యోతిబాయ్ ఫైల్ ఫోటో

మండలంలోని రాయలప్ప దొడ్డి తండా గ్రామానికి చెందిన గిరిజన మహిళ జ్యోతిబాయ్ మూడు రోజుల క్రితం జ్వరంతో బాధపడుతూ భూప సముద్రంలో గల ఆర్ఎంపీ డాక్టర్ బోయ చిరంజీవి వద్దకు వెళ్లగా అతను పరీక్షించిన అనంతరం అతని క్లినిక్‌లో పనిచేసే అసిస్టెంట్ ద్వారా ఇంజక్షన్ వేయించారు ఇంజక్షన్ ఎంచుకున్న తర్వాత ఇంటికి వెళ్ళగా ఇంటివద్ద ఇన్ఫెక్షన్ వేయించుకున్నచోట గాయం అయి పూర్తిగా ఇన్ఫెక్షన్ కావడంతో కళ్యాణదుర్గం ఆసుపత్రికి చేర్పించగా అక్కడి వైద్యులు 108లో అనంతపూర్ కు తీసుకెళ్లండి అని చెప్పడంతో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఇన్ఫెక్షన్ జరిగిన చోట ఆపరేషన్ చేసిన అనంతరం పరిస్థితి తీవ్రంగా ఉంది అంటూ బెంగళూరు గాని కర్నూల్ గాని తీసుకెళ్లండి అని ప్రతిపాదించగా వారు అనంతపురంలోని సవేర ఆసుపత్రి తీసుకెళ్లినట్లు సమాచారం నిన్నటి రాత్రి ఆమె ఇన్ఫెక్షన్ తీవ్రం కావడంతో మృతి చెందినట్లు సమాచారం దీంతో బాదిత కుటుంబ ఆర్ఎంపీ డాక్టర్ బోయ చిరంజీవి, అతని సిబ్బంది మరియు ఎవరైతే మందులు సూదులు అమ్మిన మెడికల్ షాప్ యజమానుల మీద చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున అనంతపురం ఆస్పత్రి వద్ద ఆందోళన చేస్తున్నట్లు సమాచారం వివరాలు తెలియాల్సి ఉంది.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్

బెలుగుప్ప, జనవరి 2 ప్రభాతవార్త



ప్రదర్శనను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ మండలంలో 10 ఉన్నత పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి మల్లారెడ్డి, ఎంఈఓ-2 వారికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్‌కు 10 పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తాము తయారు చేసిన సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. ఈ నమూనా ప్రదర్శనలో మొదటి బహుమతి మహేశ్వరి, 9వ తరగతి బి సెక్షన్, తయారు చేసిన రాకెట్ లాంఛర్, మొబైల్ కంట్రోల్ రిపేరింగ్‌కు గాను ద్వితీయ బహుమతులు మాయశ్రీ, టి.పార్వతి (8వ తరగతి, ఎంపియుసి స్కూల్, కోనంపల్లి)లకు అందించారు. 3వ బహుమతి హరికృష్ణ (రోబోట్, నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) అను ఉపాధ్యాయునికి లభించింది. వీరందరూ జిల్లా స్థాయిలో 3వ తేదిన జరిగే పోటీల్గొనాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ రఫి, ఉమాశంకర్, రామ్మూర్తి, సుధ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్

లేపాక్షి, జనవరి 2 ప్రభాతవార్త

లేపాక్షి శ్రీదుర్గా పాపనాశేశ్వరవీరభద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ గురువారం జిల్లా కలెక్టర్ చేతన్‌ను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా వీరభద్రాలయం అభివృద్ధిపై చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్‌కు వివరించారు. వీరభద్రాలయాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను కూడా కలెక్టర్‌కు వివరించారు. అదేవిధంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌ను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా లేపాక్షి ఆలయానికి రావాలని కలెక్టర్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌లను ఆలయ చైర్మన్ కోరారు.



జిల్లా కలెక్టర్‌ను కలిసిన రామానందన్

## వైఎస్ఆర్‌సిపిని విమర్శించే స్థాయి నీకు లేదు

### - మండల కన్వీనర్ చిన్న మచ్చన్న



మాట్లాడుతున్న వైకాపా మండల కన్వీనర్ చిన్న మచ్చన్న

బెలుగుప్ప, జనవరి 2 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి ఎంపిపి పెద్దన్నకు లేదని మండల కన్వీనర్ చిన్నమచ్చన్న పేర్కొన్నారు. బెలుగుప్ప మండల కేంద్రంలో వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో గురువారం మండల కన్వీనర్ మచ్చన్న, మాజీకన్వీనర్ శ్రీనివాసులు, వైస్‌ఎంపిపి వెంకటరెడ్డి, ఎంపిటిసి వీరబొమ్మన్న, మాజీకోఆపరేటివ్ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. 31.12.2024వ తేదిన టిడిపి తీర్థం పుచ్చుకున్న మండల ఎంపిపి పెద్దన్న వైఎస్ఆర్‌సిపిని, వైఎస్ఆర్‌సిపి పార్టీకి రాజీనామా చేసి మరల ఎన్నికల్లో గెలిచి మాట్లాడాలని తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గ స్థాయి ఉండే విశ్వేశ్వర్‌రెడ్డిని, మా అధినేత జగన్‌మహన్‌రెడ్డిని విమర్శిస్తే తగిన గుణపాటం చెబుతామని హెచ్చరించారు. 30 సంవత్సరాల నుంచి వైఎస్ఆర్ సిపిలో పని చేస్తూ రెండు సార్లు మాత్రమే సర్పంచు ఎన్నికల్లో గెలిచి, రెండోసారి ఎంపిటిసిగా గెలిచి మండలంలో వైఎస్ఆర్ సిపికి పూర్వ వైభవం తెప్పిస్తానని, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి కాళ్లు పట్టుకుని ఒక సంవత్సరాలు, రెండు సంవత్సరాలకు ఎంపిపి పదవి ఇవ్వాలని విన్నవించుకున్న తర్వాతే నీకు వైఎస్ఆర్‌సిపి నుంచి ఎంపిపి పదవి ఇవ్వడం జరిగింది. అలాంటి వారిని నువ్వు విమర్శిస్తావా అని ప్రశ్నించారు. ఈ రోజు వైఎస్ఆర్‌సిపి 23 మంది ఎమ్మెల్యేలు, ఎంపిలు పోయినా కూడా వైఎస్ఆర్‌సిపి క్యాడర్‌ను బలోపేతం చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్‌సిపిని అధిక మెజార్టీతో గెలిపించి మా అధినేత జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తామని తెలిపారు. అనంతరం విశ్వేశ్వర్‌రెడ్డిని కానీ, అధినేతను కానీ విమర్శిస్తే తగినగుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కనీసం మండలంలో 11 ఎంపిటిసిలు, జడ్పిటిసిలు ఒక్కరు కూడా నీకు మద్దతు లేదు, అయినా కూడా నాకు మద్దతు ఉందని ప్రగల్బాలు పలుకుతున్నావే తప్పా ఏమీలేదన్నారు. మండలంలో ఎన్నోగ్రాంట్లు వచ్చినా కనీసం ఒక ఎంపిటిసికి ఇవ్వకుండా మీకు ఇష్టంవచ్చినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తిమ్మారెడ్డి, సంతోష్‌రెడ్డి, ఎరిస్వామి, ధనుంజయ, చెక్కె తిప్పేస్వామి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు



మాట్లాడుతున్న తహశీల్దారు షర్మిల

బెలుగుప్ప, జనవరి 2 ప్రభాతవార్త

మండల పరిధిలో నర్సాపురం గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సును ప్రభుత్వం, కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సును తహశీల్దారు షర్మిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మండల కన్వీనర్ ప్రసాద్ అధ్యక్షత వహించగా తహశీల్దారు షర్మిల మాట్లాడుతూ.. భూములకు సంబంధించిన అభ్యంతరాలు ఉంటే రైతులు, ప్రజలు సమస్యలను అర్జీ రూపం ద్వారా ఇస్తే 90 రోజుల్లో పరిష్కరిస్తామని వారికి తెలిపారు. అందులో భాగంగా భూ కొలతలు, ఆన్‌లైన్‌లో నమోదు కాని పేర్లను, రీ సర్వే భూములను, సరిహద్దులకు సంబంధించిన వాటిని కూడా చుక్కల భూములను పరిష్కరిస్తామని వారికి తెలిపారు. ఆన్‌లైన్‌లో ఆర్‌టిజిఎస్ నమోదు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమాదేవి, పంచాయితీ కార్యదర్శి శ్రీరాములు, గ్రామ సర్వేయర్ రాజు, విఆర్ఓ ఎరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మిడియెట్ పబ్లిక్ పరీక్షలు బెలుగుప్పలోనే జరగాలి

బెలుగుప్ప, జనవరి 2 ప్రభాతవార్త



వినతిపత్రం అందిస్తున్న ఎఐఎస్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి

మండల కేంద్రంలో 3 సంవత్సరాల నుంచి ఇంటర్మిడియెట్ విద్యార్థులు, కస్తూర్బాయి గాంధీ విద్యార్థులు కళ్యాణదుర్గంలో జరిగే పరీక్షలకు రోజూ వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని, ఇంటర్మిడియెట్ పరీక్ష కేంద్రాలను బెలుగుప్ప మండలంలోనే ఏర్పాటు చేయాలని ఎఐఎస్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి ఆర్ఐఓ వెంకటరమణ న ఆయక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలం నుంచి కళ్యాణదుర్గం వెళ్లేందుకు రాకపోకలకు బస్సు సౌకర్యం లేదని, 9 గంటలకు వెళ్లాలంటే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, కావున వెంటనే పరీక్ష కేంద్రాన్ని బెలుగుప్పలోనే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాధజ్యోతి, జిల్లా కార్యదర్శి చందు, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఏపిటిఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ

చిలమత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త

మండలంలోని ఉర్దూ పాఠశాలలో గురువారం విద్యాధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల సమక్షంలో ఏపిటిఎఫ్-257, ఏపిటిఎఫ్-1938 క్యాలెండర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడుతూ విద్యారంగం, ఉద్యోగ ఉపాధ్యాయులకు నెలకొన్న సమస్యల పరిష్కరించాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 117 జిఒ వెంటనే రద్దు చేసి ఉద్యోగులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఐఆర్‌ను సంక్రాంతికి ప్రకటించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండలంలోని సంజీవరాయునిపల్లి గ్రామంలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న అరుణ్‌బాబు రిటైర్మెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు పద్మప్రియ, సల్మాన్‌రాజు, టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి, రాష్ట్ర ఎస్‌సి కార్పోరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, నందీశప్ప, కోడూరు మాజీ సర్పంచు సోమశేఖర్, ఏపిటిఎఫ్-257 మండల ప్రధానకార్యదర్శి వి.రవికుమార్, మండల అధ్యక్షులు ఇ.నాగేంద్ర, జిల్లాకౌన్సిలర్‌లక్ష్మీపతి, నరేష్,మహిళా అధ్యక్షురాలు శశికళ, ఉపాధ్యక్షులు ఎం.నిర్మల,పద్మ,రవిశంకర్,శ్రీనివాసమూర్తి, రామకృష్ణ, ఏపిటిఎఫ్-1938 జిల్లా ప్రధాన కార్యదర్శి కాలువ సురేంద్ర, ఉపాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, జెపిసి చైర్మన్ అలీముల్లా, మండల అధ్యక్షులు సుందర్‌రాజు, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్‌రెడ్డి, కార్యదర్శులు పాపిరెడ్డి, నరసింహప్ప, అతావుల్లా, దుబ్లానాయక్, హరీష్‌రెడ్డి, ఆదిమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



ఏపిటిఎఫ్ క్యాలెండర్లను విడుదల చేస్తున్న దృశ్యం

## వైసీపి పెద్దలను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

డి.హీరేహాళ్, జనవరి 02 ప్రభాతవార్త:



మాజీ ఎంపిని కలిసిన వైసీపీ శ్రేణులు , జిల్లా పరిషత్ చైర్మెన్ గిరిజమ్మను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న వైసీపీ నాయకులు.



అనంతను కలిసిన వైసీపీ నాయకులు

రాయదుర్గం నియోజకవర్గంలోని మూడు మండలాలకు చెందిన వైసీపీ శ్రేణులు జిల్లా కేంద్రంలోని వైకాపా పార్టీ పెద్దలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం డి.హీరేహాళ్ మండలం వైసీపీ మాజీ మండల కన్వీనర్ వన్నూరుస్వామి, బొమ్మనహాళ్, రాయదుర్గం వైసీపీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, బోర్‌వెల్ నాగిరెడ్డిలు జిల్లా కేంద్రానికి తరలివెళ్లి వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంతవెంకటరామిరెడ్డి, మాజీ ఎంపి, కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసీపీ బాధ్యులు తలారి రంగయ్య, జిల్లాపరిషత్ ఛైర్మెన్ బోయ గిరిజమ్మలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా ముగ్గురు నేతలను మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన వైసీపీ మండల కన్వీనర్ రవీంధ్రనాథ్‌రెడ్డి

డి.హీరేహాళ్, జనవరి 02 ప్రభాతవార్త:



వైసీపీ మండల కన్వీనర్ రవీంద్రనాథ్‌రెడ్డి

వైసీపీ మండల కన్వీనర్‌గా ఎట్టకేలకు గొడిశెలపల్లి రవీంద్రనాథ్‌రెడ్డిని వైసీపీ నియోజకవర్గం బాధ్యులు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ మండల శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం డి.హీరేహాళ్ మండల వైసీపీ శ్రేణులు నియోజకవర్గం మెట్టు ఆధ్యక్షతన సమావేశమై చర్చలు అనంతరం నూతన మండల కన్వీనర్‌గా రవీంధ్రనాథ్‌రెడ్డిని ఎంపిక చేశారు. కన్వీనర్‌గా ఎంపికైన ఆయన మాట్లాడుతూ మండల కన్వీనర్‌గా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండల పార్టీ శ్రేణులకు ముందుగా ధన్యవాధాలు తెలుపుతూ నా పై ఉంచిన బాధ్యతను విస్మరించనని, పార్టీకి మరియు పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ పార్టీ భలోపేతానికి కృషిచేస్తానని ఆయన ఈ సందర్బంగా తెలిపారు. వైసీపీ అధిష్టానంతో పాటు జిల్లా, రాయదుర్గం నియోజకవర్గం పార్టీ పెద్దలు నా ఎంపికకు సహకరించినందుకు వారికి ఎళ్లవేల అందుబాటులో ఉంటూ మండల పరిధిలోని పార్టీ శ్రేణులను, అభిమానులను అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు వెళుతానని ఆయన ఈ సందర్బంగా తెలిపారు.

## రాగిపంట సాగుపై అవగాహన

లేపాక్షి, జనవరి 2 ప్రభాతవార్త



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఒ

మండలంలోని కొండూరు, చోళసముద్రం రైతు సేవా కేంద్రంలో వ్యవసాయంశాఖ ఆధ్వర్యంలో గురువారం రాగిపంటపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి శ్రీలత మాట్లాడుతూ ప్రతి రైతు రాగిపంటను సాగుచేయాలని, సాగుచేసిన విత్తనాలను రాగి కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక క్వింటాకు 4290 రూపాయల మద్దతు కల్పిస్తుందని తెలిపారు. రాగిపంట సాగుచేయడం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని రాగిని తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. 2-5 కిలోల విత్తనం 5 సెంట్ల నారుమడి చేసుకుని 21 రోజుల తరువాత ప్రధాన పొలంలో నాట్లు వేయడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రాగిలో కలుపు సమస్య తక్కువగా వుంటుందని కలుపు నివారణకు పెండిమితాలిన్ వాడాలని తెలిపారు. ఎరువులను రైతులు కాంప్లెక్స్ రూపంలో కాకుండా సూటి ఎరువుల రూపంలో 12 కిలోల నైట్రోజన్, 12 కిలోల పాస్పరస్, 8 కిలోలపొటాష్ దుక్కిలోవేసుకోవాలని రైతులకు సూచనలు,సలహాలు, మెళకువలను తెలియచేశారు. అదేవిధంగా రైతులు వరిపంటనాట్లు త్వరగా వేసుకోవాలని ఆలస్యంఅయితే దిగుబడితగ్గుతుందని జింక్‌లోపం కూడా ఆశిస్తుందని రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ పుష్పలత, రైతుసేవా కేంద్రంసిబ్బంది ముత్యాలప్ప,సుమియాభాను,రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం..

డి.హీరేహాళ్, జనవరి 02 ప్రభాతవార్త:

డి.హీరేహాళ్ మండలం కల్యం నూతన సచివాలయ భవనంకు విద్యుత్ సక్రమంగా సరఫరా కాకపోవడంతో సేవలకు అంతరాయం ఏర్పడుతున్నట్లు జిల్లా విభిన్నప్రతిభావంతుల సంఘం అధ్యక్షుడు హరిజన శివయ్య తెలిపారు. గురువారం ఆయన చరవాణి ద్వారా వార్తకు సమాచారం అందిస్తూ విద్యుత్ సరఫరా అంతరాయంతో ప్రజలకు అందాల్సిన కుల, ఆధాయ ధృవీకరణ పత్రాలు,ఫించన్ల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి తదితర సేవలకు అంతరాయం ఏర్పడుతుండటంతో ప్రజలు విసుగుచెందుతున్నారని, అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సచివాలయ భవనంకు నిరంతరంగా విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేలా విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు చేపట్టి సేవలకు అంతరాయం కలుగకుండా చూడాలని ఆయన కోరారు. విద్యుత్ సరఫరా అంతరాయం విషయమై స్థానిక విద్యుత్ లైన్‌మాన్ మరమ్మతులకు చర్యలు చేపట్టినా ఆయనకు బోదపడటం లేదని ఏఈ పై స్థాయి అధికారులు అంతరాయంను బాగుచేసేటట్లు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

## మండలస్థాయి ఎస్ఎంసి ట్రైనింగ్

లేపాక్షి, జనవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలోని ఎంఆర్‌సి కార్యాలయంలో మండల స్థాయి ఎస్ఎంసి ట్రైనింగ్ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఒ నాగరాజునాయక్ మాట్లాడుతూ ఎస్ఎంసి ట్రైనింగ్‌ను అందరూ ఉపయోగించుకోవాలని బడి బయట వున్న పిల్లలను బడిలో చేర్పించడం, బాల్య వివాహాలను అరికట్టడం, తదితర బాధ్యతలు తీసుకోవాలని తెలియచేశారు. ఎస్ఎంసి ట్రైనింగ్ అబ్జర్వర్ మాస్టర్ ట్రైనర్ పఠాన్ బాబాద్దీన్‌ఖాన్ మాట్లాడుతూ ఎస్ఎంసి చైర్మన్ పదవి అనేది ఒక బాధ్యతగా తీసుకుని పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని, పాఠశాల అవసరాలు ఏవేవి వున్నాయో వాటిని తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు, బాలల హక్కులను కాపాడడానికి నిరంతరం కృషి చేయాలని ఎస్ఎంసి మెంబర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 కుళ్లాయప్ప, ఆర్‌పిలు సురేష్‌బాబు, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి మెంబర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల పాత్ర కీలకం - ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైనదని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ తెలిపారు. ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సరపు క్యాలెండర్లను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎంపి అంబికా లక్ష్మినారాయణ వేర్వేరుగా ఆల్ మేవా జిల్లా, డివిజన్ శాఖల కార్యవర్గ సభ్యుల సమక్షంలో కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. ఉద్యోగులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించాలని పథకాల అమలు సమర్థవంతంగా జరిగే క్రమంలో ఉద్యోగుల కృషి ఎంతో అవసరం అన్నారు. కొత్త ఏడాదిలో ఉద్యోగుల కుటుంబాలు సంతోషంగా సాగాలని ఎంపి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా నాయకులు షేక్‌షావలి, ఫక్రుద్దీన్, ఫరూక్, హిదాయతుల్లా, జీలాన్, సర్దార్, జాకీర్, మసీఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

## వక్ఫ్ ఆస్తుల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి - రిటైర్డ్ ఏఎస్‌పి ఎస్‌ఏ రజాక్

అనంతపురం కల్చరల్, జనవరి 2 ప్రభాతవార్త

దశాబ్దాలుగా వక్ఫ్ ఆస్తుల ఆధాయం దుర్వినియోగమ వుతున్నాయని రిటైర్డ్ ఏఎస్పీ ఎస్ఏ రజాక్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నగరంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంతపురం నగరంలోని పాతూరు మటన్ మార్కెట్ ఎదుట ఉన్న మదరస్సాను ఎందుకు కూల్చారని, అదే సమయంలో మదరస్సా పక్కనే ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ లు ఎందుకు కూల్చలేదని ప్రశ్నించారు. ముతవల్లిగా ఎంపిక కావాలంటే ఎన్నిక జరగాలని అన్నారు. కానీ ఎన్నిక జరగకుండానే షకీల్ షఫిని ముత వల్లిగా ఎలా ఎంపిక చశారని వక్ఫ్‌బోర్డును ప్రశ్నించారు. వక్ఫ్ నియామకాల ప్రకారం అనంతపురం నగరంలోని మూడు ప్రధాన మసీదుల్లో నమాజు చదివేవారే ముతవల్లి పదవికి అర్హులని ఎస్ఏ రజాక్ స్పష్టం చేశారు. ఈ అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. త్వరలో డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి ఫిర్యాదు చేస్తామని రిటైర్డ్ ఏఎస్పి ఎస్ఏ రజాక్ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ ఏఎస్‌పి ఎస్‌ఏ రజాక్

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోషియేషన్ నూతన వార్షి క్యాలెండర్ ఆవిష్కరణ



వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

అనంతపురం న్యూటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోషి యేషన్ వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో సోషల్ వెల్ఫేర్ డిడి ఎస్.ప్రతాప్ సూర్యనారాయ ణరెడ్డి, హెచ్‌డబ్ల్యూఓ జిల్లా అధ్యక్షు లు ఎస్.రాముమాయక్, జిల్లా కార్యదర్శి సురా ఆంజినేయులు కోశాధి కారి, బి.బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.భాస్కర్‌రెడ్డి, అసోషియేషన్ ప్రెసిడెంట్ రామాంజిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గురు ప్రసాద్ సహాఅధ్యక్షులు సి.నాగరాజు, ఆదినారాయణ జగన్నాథ్, సంజీవరాయుడు, బి.నాగరాజ్, నాగార్జున రెడ్డి, నందమోహన్‌రెడ్డి, వసంత, నాగలక్ష్మి, సునీత, ధనుంజయ, లక్ష్మినారాయణ, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియారిటీ జాబితాలో అభ్యంతరాలు తెలపాలి

అనంతపురం న్యూటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మున్సిపల్ కార్పోరేషన్, మున్సిపాలిటీ పాఠశాలలో పని చేయుచున్న ఉపాధ్యాయులందరూ పిఎస్‌హెచ్, పాఠశాల సహాయకులు (తెలుగు, హిందీ, ఉర్దూ) పదోన్నతులు భర్తీ చేయుట కొరకు టెనేటివ్ సీనియారిటీ జాబితా డిఇఓ బ్లాగ్‌లో ఉంచబడింది. కావున సీనియారిటీ జాబితాలోని ఏవైనా అభ్యంతరములు ఉన్నట్లైతే శుక్రవారం సాయంత్రం 5 గంటలలోపల సంబంధిత హెచ్‌ఎం/ఎంఈఓల ద్వారా తగు ఆధారాలతో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించవలసినదిగా కోరారు.

## 8న జడ్పి స్టాండింగ్ కమిటీ సమావేశం - జడ్పి సీఈఓ రామచంద్రారెడ్డి వెల్లడి

అనంతపురం సిటీ, జనవరి 2 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశాన్ని ఈ నెల 8న నిర్వహించనున్నట్లు జడ్పి సీఈఓ రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జడ్పి సమావేశ మందిరంలో ఆర్థిక, ప్రణాళిక పనులు విద్య, వైద్య సేవల స్థాయి సంఘ సమావేశాలు చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించ నున్నారన్నారు. అదే విధంగా అదనపు సమావేశ భవనంలో మహిళా, శిశు సంక్షేమం, వ్యవసాయం, సాంఘీక సంక్షేమం స్థాయి సమావేశాన్ని నిర్వహిం చనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయా సమావేశాలకు ఆయా స్థాయి సంఘం సభ్యులతోపాటు ఆయా విభాగాల అధికారులు హాజరు కావాలని ఆయన సూచించారు.

## జెడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఏఈఓలు

అనంతపురం రూరల్, జనవరి 02 ప్రభాతవార్త:

అనంత జిల్లా వ్యవసాయశాఖ అధికారిని ఉమామహేశ్వరమ్మను జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం వారు ఆమె చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలసి ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు అందరు బాగా పనిచేసి వ్యవసాయశాఖకు మంచి పేరు తీసుకరావాలని ఆమె తెలియజే శారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారాల సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి బ్యాళ్ల మురళికృష్ణ,జిల్లా మాజీ కార్యదర్శి గంగులప్ప, రామన్న,మాజీ కోశాధికారి శ్వేత,సంఘసభ్యులు ఆదినారాయణ, రాము, షరీఫ్,సునీత,సుజిత ,శైలాజ, రంజిత, గంగులయ్య, వీరాంజనేయులు, పవన్, వీరితో పాటు వివిధ మండలలా వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జెడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఏఈఓలు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంకు సంబంధిం చిన నూతన సంవత్సర క్యాలెం డర్ ను గురువారం జాతీయ రహదారుల పర్యవేక్షక ఇంజినీర్ కె.హరి ప్రసాద్‌బాబుచే ఆవిష్క రించబడింది. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా అధ్యక్షులు బి.గోపికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామనాయక్, నగర అధ్యక్షులు రఫి, మహిళా అధ్యక్షురాలు వై.సాంశివయ్య, బి.వేణు, నాగేశ్వరరావు, కె.సి. నాగరాజు, నాగార్జున శ్రీనివాసులు, వినోద్, సుధాకర్, ఆయుష్ డిపార్ట్‌మెంట్ తిమ్మరాజు, సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు హనుమంతు, వరప్రసాద్, డిస్టిక్ బడి సభ్యులు, సిటిబాడీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం

శింగనమల, జనవరి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని గురుగు ంట్ల గ్రామానికి చెందిన వరకూటి శ్రీనివాసులు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసు కుని నాగలగుడ్డం గ్రా మానికి చెందిన వైఎస్‌ఆర్‌సిపి నాయకులు దాసరి వెంకటరమణ రూ. 10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యల కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొం టున్న శ్రీనివాసులుకు అండగా ఉంటామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఏమైనా అవసరం అయితే ఇంకా అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పవన్, లక్ష్మణ్, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న దాసరి వెంకటరమణ

## జేడిఏకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యూనియన్ నాయకులు

అనంతపురం ఓల్డ్‌టౌన్ జనవరి 2 ప్రభాతవార్త

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వ రమ్మను అంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఎంప్లా యిస్ యూనియన్ సర్వీస్ అసో సియేషన్ అధ్యక్షు, కార్యదర్శు బి. రాజేంద్రప్రసాద్ ఎస్ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో జేడీఏని కలిసిన యూనియన్ నాయకులు అసోసి యేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు అనంతరం జెడి మాట్లాడుతూ అధికారులు మినిస్ట్రీరియల్ సిబ్బంది సమన్వయంతో పనిచేసే వ్యవసాయ శాఖకు ఉత్తమ ఫలితాలు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రమణా రెడ్డి, ప్రానేష్, రాజగోపాల్ నరసింహులు సల్మా, పద్మావతి, వీరేష్ ,హాఫీజ్, శ్రీనివాసులు కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.



నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు

## ధాన్యం సేకరణ లక్ష్యాన్ని పూర్తి చేస్తాం
### ఏపీ పవర్సరఫరాల సంస్థ మేనేజర్ రమేష్ రెడ్డి

అనంతపురం ఓల్డ్ టౌన్ జనవరి 2 ప్రభాత వా ర్తప్రభుత్వం నిర్దేశించిన ధాన్యం సేకరణ లక్ష్యాన్ని పూర్తి చేస్తామని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల సంస్థ మేనేజర్ రమేష్ రెడ్డి తెలిపారు జిల్లా వ్యాప్తంగా ధాన్యం సేకరణ పై వార్తతో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కనేకల్ బొమ్మనహాళ్ డి హీరో హాల్ గార్లదిన్నె ప్రాంతాలలో అధికంగా వరి సాగు జరిగిందని, ప్రభుత్వం 12500 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ఆదేశించిందని డిసెంబర్ 10 తేదీ నుండి జనవరి 2 తేదీ వరకు 875 మంది రైతులు నుండి 10200 క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించామని దీని విలువ 23. 67 కోట్లు కాగా 762 మంది రైతులకు 21.78 కోట్ల సొమ్మును జమ చేశామని తెలిపారు . ఈ క్రాప్ బుకింగ్ ద్వారా నమోదు చేసుకున్న రైతుల నుండి మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు .

## రాచేపల్లిలో రెవెన్యూ సదస్సు



రెవెన్యూ సదస్సులో మాట్లా డుతు న్న డిప్యూటీ తహశీల్దారు ప్రకాష్‌రావు



సమావేశానికి హాజరైన గ్రామస్తులు

శింగనమల, జనవరి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాచేపల్లి గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ తహశీల్దారు ప్రకాష్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాచేపల్లి రెవెన్యూ గ్రామంలో రీ సర్వే వల్ల సమస్యలు బయటపడ్డాయని, త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఇంటి పట్టాలు, పాస్‌బుక్కు సమస్యలు, పంట పొలాలకు సంబంధించిన సమస్యలు కానీ ఉంటే అర్జీ ద్వారా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారి గుర్రప్ప, పంచాయితీ కార్యదర్శి మహ్మద్ బాషా, విఆర్ఓ నాగేంద్ర, గ్రామ సర్వేయర్ అరుణ్‌కుమార్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## రేపటి నుండి జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

అనంతపురం న్యూటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

జిల్లాలోని 23 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 11100 మంది విద్యార్థులకు సమీపంలో ఉన్నత పాఠశాలల ఏజెన్సీలతో విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం క్రింద మధ్యాహ్న భోజన సరఫరా ఈ నెల 4 నుంచి ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్ సమన్వయం తో ప్రభుత్వ వారి ఆదేశాల మేరకు పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరుగుతుందని డిఇఓ ఎం.ప్రసాద్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్న భోజనం ప్రారంభించే కళాశాల విద్యార్థుల సంఖ్య ఆధారంగా అదనంగా వంట మనిషి ఏర్పాటు, పాఠశాలలో తయారు చేసిన భోజనాన్ని కళాశాలకు చేర్చే బాధ్యత కళాశాల ప్రిన్సిపాల్ దే అన్నారు. కొత్త ఏజెన్సీలో ఏర్పాటు అవసరమైతే అందుకు కావలసిన వంట పాత్రలు కళాశాలలో ఉన్న నిధుల నుంచి కొనుగోలు చేయాలన్నారు. డొక్కా సీతమ్మ, మధ్యాహ్న బడి భోజన పథకంను ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించాలన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి శాస్త్రవేత్తలుగా ఎదగాలి - ఇన్‌చార్జ్ ఎంపిడిఓ వాసుదేవరెడ్డి



సైన్స్‌ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న ఇన్‌చార్జ్ ఎంపిడిఓ వాసుదేవరెడ్డి



నమూనాలను పరిశీలిస్తున్న అధికారులు

యల్లనూరు, జనవరి 2 ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి చదివి మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఇన్‌చార్జ్ ఎంపిడిఓ వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం సైన్స్‌ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ ఎంపిడిఓ వాసుదేవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సైన్స్‌ఫెయిర్ కార్యక్రమాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను మంచి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం సైన్స్‌ఫెయిర్‌లో విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలను పరిశీలించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ చంద్రశేఖర్, ఎంఇఓ-2 పరమేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రసాద్ బాబు ఇంటర్మీడియెట్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ హాజరై, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎంపి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 75పైగా సంవత్సరాలుగా విద్యా ఉపాధ్యాయ రంగానికి విశేష సేవలు అందిస్తూ హక్కులకై కలబడు బాధ్యతలకై నిలబడు అనే నినాదంతో రాజీలేని పోరాటాలను చేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి విద్యారంగ అభివృద్ధికి తోడ్పడుతూ ఉందని మా కూటమి ప్రభుత్వం విద్యా రంగంలో అనేక సంస్కరణలు చేపడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తుందని విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి సిద్దంగా ఉందని ఇందులకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రసాద్ బాబు మాట్లా డుతూ.. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నాటి నుంచి నేటి వరకు అనేక పోరాటాలు ఉద్యమాలు సాగిస్తూ సమస్యల పరిష్కారానికి ముందుండి ఉపాధ్యాయ సంక్షేమానికి కృషి చేస్తుందని తనవంతుగా జిల్లాలోని ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎన్.రఘురామిరెడ్డి, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నరసింహులు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎన్.రఘురామిరెడ్డి, రాష్ట్ర పూర్వ కార్యదర్శి జి.పాతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరా జుద్దీన్, జిల్లా పూర్వ అధ్యక్షులు బి.వెంకటేషులు, జిల్లా పూర్వ ప్రధాన కా ర్యదర్శి బి.హనుమప్ప, సబ్ కమిటీ సభ్యులు సతీష్‌కుమార్, బి.బొమ్మ య్య, నరేష్, బి.చెన్నకే శవ ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.వన్నప్ప, కల్చరల్, కమిటీ కన్వీనర్ జి.గురురాజ్ జీవోల కమిటీ కన్వీనర్ బాల రామ్మోహన్, రాష్ట్ర కౌన్సిలర్లు వెంకటరమణ, సర్దార్‌వలి, జిల్లా నాయకులు, ఓబులేసు, రామకృష్ణ, రామాంజినేయులు, వీరితోపాటు దాదాపు 200 మంది ఏపిటీ ఎఫ్ నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఏపిటిఎఫ్ నేతలు

## ప్రీమియం మద్యం స్టోర్ ఏర్పాటుకు దరఖాస్తు గడువు పొడిగింపు

అనంతపురం ఓల్డ్ టౌన్ జనవరి 2 ప్రభాతవార్త ప్రీమియం మద్యం స్టోర్లు ఏర్పాటు చేయడానికి ఎక్సైజ్ శాఖ దరఖాస్తులను ఆహ్వానించగా స్పందన రాకపోవడంతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రీమియం మద్యం స్టోర్ ఏర్పాటుకు దరఖాస్తు చేయడానికి ఈనెల 7వ తేదీ వరకు గడువును పొడిగిస్తున్నట్లు అనంతపురం జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు సంవ త్సరాల కాల వ్యవధితో ఏర్పాటు చేయబోయే ప్రీమియం స్టోర్ లకు ఆన్లైన్ ఆఫ్లైన్ పద్ధతి లో దరఖాస్తులు చేసుకోవచ్చని ఈ దరఖాస్తులు సూపరిండెంట్ కార్యాలయంలో మాత్రమే అందజేయాలని సూచించారు. స్టోర్కు దరఖాస్తు చేయబోయే దర ఖాస్తుదారులు 15 లక్షలు నాన్ రీఫాడబుల్ ఫీజులు చెల్లించాలని అలాగే స్టోర్ లైసెన్స్ ఫీజు కోటి రూపాయలుగా నిర్ణయించారని తెలిపారు ప్రీమియం స్టోర్ ఏర్పాటు చేయడానికి కనీసం 4000 చదరపు అడుగుల వాణి కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రీమియం స్టోర్ ఏర్పాటు చే యడానికి లైసెన్స్ ను లాటరీ పద్ధతి ద్వారా కేటాయి స్తామన్నారు

## నార్పల మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ బుసగాని నాగేశ్వరరావు

నార్పల,జనవరి 01. ప్రభాతవార్త..నార్పల మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ బుసగాని నాగేశ్వరరావు. 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ,2025 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలందరూ కుటుంబ సభ్యులతో సంపూర్ణ ఆరోగ్యంతో,సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకల్లో మండల ఎంపీటీసీలు, సర్పంచులు,వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ నాగేశ్వరరావు పార్టీ కార్యకర్తల మధ్య ఆనందంగా కేక్ కట్ చేసి,శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. వేడుకలు హర్షాతిరేకంగా జరిగాయి,అందులో నార్పల వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొని కార్యక్రమాన్ని మరింత సందడిగా మార్చారు.

## నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నార్పల టీడీపీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు)

నార్పల,జనవరి 01. ప్రభాతవార్త..నార్పల మండల ప్రజలందరికీ తెలుగు దేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి టీడీపీ పార్టీ కార్యకర్తలు, అభిమానులు,రైతులు ఆయన వద్దకు చేరుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. తమకు శుభాకాంక్షలు తెలియజేయటానికి వచ్చిన పార్టీ కార్యకర్తలు, అభిమానులు,పండ్లు పూలమాలలు మరియు గజ మాలలతో సత్కరించి కేకులు కట్ చేసి పెద్ద సంఖ్యలో రావడంతో అతిథులందరినీ ఆకుల విజయ్ కుమార్ ఆప్యాయంగా పలకరించారు. వీరందరికీ ఉదయం అల్పాహారం మరియు మధ్యాహ్నం మాంసాహార భోజన సదుపాయాన్ని ఏర్పాట్లు చేయించారు.ఈ వేడుకలకు టీడీపీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై,ఆకుల విజయ్ కుమార్ పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నార్పల మండల ప్రజలందరికీ,రైతన్నలకు, సోదరీ సోదరీమణులకు ఈ కొత్త సంవత్సరంలో సంతోషం, ఆరోగ్యం,శాంతి మరియు అభివృద్ధి వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.జన సందోహంతో ఉత్సాహంగా సాగిన ఈ వేడుకల్లో,నార్పల మండల ప్రజలు ఆకుల విజయ్‌కుమార్ పట్ల తమ అభిమానం మరియు మద్దతును చాటుకున్నారు.

## నార్పల మండల వైఎస్సార్సీపి నాయకులతో నూతన సంవత్సర వేడుకలు
### మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆలూరు సాంబ శివారెడ్డి

నార్పల జనవరి 01 ప్రభాతవార్త.నార్పల మండల ప్రజలందరూ నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో,అభివృద్ధి చెందాలని అనంత పురం జిల్లా వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి ఆకాంక్షించారు. అనంతపురం నగరంలో ఉన్న ఆయన స్వగృహం నందు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిపారు.ఆలూరు సాంబశివారెడ్డికి వైఎస్ఆర్సిపి నాయ కులు ప్రజాప్రతినిధులు అభిమానులు పలువురు మొక్కలు అందజేసి శుభాకా ంక్షలు తెలిపారు. అనంతరం వైయస్ఆర్సీపీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. గత అనుభవాలను నెమరేసుకుంటూ పొరపా ట్లకు తావు లేకుండా నూతన ఆలోచనలతో ప్రజలంతా ముందుకు సాగాల న్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం నెరవేర్చలేని హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి మోసపోకుండా వైఎస్సార్సీపి పార్టీని గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో నార్పల మండల వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు ప్రధాని మోది

ఓబుళదేవరచెరువు, జనవరి 2, ప్రభాతవార్త : రైతు సంక్షేమం కోసం పిఎం కిసాన్ సమ్మాన్ నిధి ప్రవేశపెట్టిన ప్రధాని నరేంద్రమోది రైతు బాంధవుడు అని పలువురు కూటమి నాయకులు ప్రసంశించారు. గురువారం స్థానిక అంబేద్కర్ కూడలిలో బిజేపి మండల అధ్యక్షుడు వీరాంజనేయులు ఆధ్వర్యంలో నరేంద్ర మోది చిత్రపటాన్ని ఉంచి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా ప్రతి రైతుకు రూ 6 వేలు నేరుగా ఖాతాలకు జమచేస్తున్నాడన్నారు. రైతులకు యూరియా, డిఏపితో పాటు రసాయన ఎరువులకు సబ్సిడీ ధరలక అందించిన ఘనత మోదికే దక్కుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ ఆర్గానిక్ కన్వీనర్ చింతా శరత్‌కుమార్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆశ్వర్థప్ప, నాయకులు రంగారెడ్డి, మేకల వెంకటరమణ, నీలకంఠారెడ్డి, రాజశేఖర్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మోది చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజేపి నాయకులు

## శింగనమల ఎస్ఐగా విజయ్‌కుమార్



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ విజయ్‌కుమార్



సిఐ కౌలుట్లయ్యను కలిసిన ఎస్ఐ విజయ్‌కుమార్

శింగనమల, జనవరి 2 ప్రభాతవార్త

శింగనమల పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా గురువారం పి.విజయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన రైల్వే జిఆర్‌పిలో పని చేస్తూ ప్రస్తుతం శింగనమల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.

**సిఐ కౌలుట్లను కలిసిని ఎస్ఐ విజయ్‌కుమార్ :**

శింగనమల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పి.విజయ్‌కుమార్ అనంతరం శింగనమల సర్కిల్ కార్యాలయంలో సిఐ కౌలుట్లయ్యను కలిసి తన జాయినింగ్‌రిపోర్ట్‌ను అందించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా శింగనమల ఎస్ఐగా బాగా పని చేసి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సిఐ కౌలుట్లయ్య తెలిపారు.

## డిఈఓను సన్మానించిన ఉపాధ్యాయ మిత్ర బృందం



డిఈఓను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పిఎస్‌హెచ్‌ఎం అసోషియేషన్ తరపున ఈ రోజు డీఈఓని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉపాధ్యాయ మిత్ర బృందం ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నారాయణస్వామి జనరల్ సెక్రెటరీ రమణ ప్రసాద్, గౌరవాధ్యక్షులు, ఉపాధ్యక్షులు ట్రెజరర్ మొదలగు ఉపాధ్యాయులు కలిసి శుభాకాంక్షలు తెలిపి కొత్త పీఎస్ హెచ్‌ఎం కార్యవరాన్ని పరిచయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, మర్రిస్వామి, వెంకటేషులు, శివయ్య, కె.ఈశ్వరయ్య, ఎ.ఈశ్వరయ్య, చిట్రా ఆంజినేయులు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిచే జిసిటిఎ క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

ప్రభుత్వం డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం (జిసిటిఎ) కాలమానిని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి అధ్యాపకుల సమస్యల గురించి కూడా చర్చించారు. తదనంతరం అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిటిఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోనం శ్రీధర్, కార్యదర్శి డా.ఎం.బాలాజీనాయక్, జోనల్ ఈసీ మెంబర్ డా.అచ్యుతానంద్, నాగభూషణం, అంకె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సినీనటి మాధవిలతపై ఫిర్యాదు చేసిన టిడిపి మహిళా నేతలు



వినతిపత్రం అందచేస్తున్న టిడిపి మహిళా నేతలు

తాడిపత్రిటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు న్యూ ఇయర్ వేడుకలు ఏర్పాటు చేయడంపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన సినీనటి మాధవిలతపై తాడిపత్రి పట్టణ పోలీసుస్టేషన్‌లో తెలుగుదేశం పార్టీకి చెందిన మాల కార్పోరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ, మహిళా కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడిపత్రి పట్టణ చరిత్ర తెలుసుకోకుండా తాడిపత్రి ప్రాంతాన్ని మహిళలను కించపరిచే విధంగా మాధవిలత మాట్లాడడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాడిపత్రి ప్రాంతంలో గంజాయి ఎక్కువగా వాడుతున్నారని తాడిపత్రి పట్టణానికి వున్న పేరు ప్రఖ్యాతలను దెబ్బతీసే విధంగా కుట్ర పూరితంగా మహిళలను కించపరిచే విధంగా నటి మాధవిలత మాట్లాడడంపై మండిపడ్డారు. తక్షణమే మాధవిలతపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు జింకా లక్ష్మీదేవి, రేష్మపర్వీన్, తలారి అరుణ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే పంచాయతీ కార్మికులు పనులేమో కాంట్రాక్టర్ల వద్దనే

## పారిశుద్ధ్య డ్రైనేజీ నిర్మూలన మరిచి కాంట్రాక్టర్ల పనులు చేస్తున్న వైనం - రూ.లక్షల జనరల్ ఫండ్ నిధులతో పనులకు టెంటర్లు అవసరం లేదా - జనరల్ ఫండ్ నిధులతో మైనర్ ఇరిగేషన్ కాలువ పనులా

పామిడి, జనవరి 02 ప్రభాతవార్త

పేరుకే పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పనులేమో కాంట్రాక్టర్ల వద్ద కొనసాగిస్తున్న వైనం గురువారం పామిడి గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామపంచాయతీ జనరల్ ఫండ్ రూ.లక్షలతో కొంతమంది కాంట్రాక్టర్లు పోలీస్‌స్టేషన్ ప్రక్కనున్న మైనర్ ఇరిగేషన్ కాలువ పనులను చేయిస్తుండగా ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను విస్మరించి గ్రామపంచాయతీకి చెందిన నీటిపంపింగ్ మోటారును సైతం తీసుకెళ్ళి డ్రైనేజీ నీటిని పంపింగ్ చేస్తుండటంపై అనేక విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. పారిశుద్ధ్య కార్మికులను అధికారులే కాంట్రాక్టర్ల వద్దకు పంపిస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్న నేపద్యంలో ఉదయం నుండి కాంట్రాక్టర్ పనులను చేస్తున్న ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులను ఇదేమిటని ప్రశ్నించగా మా అధికారులు పంపింపిచారని అందుకే ఈ పనులను చేస్తున్నామని తెలియజేయటం గమనార్హం. కాంట్రాక్టర్లు చేస్తున్న పనుల్లో వారే కూలీలతో పనులను చేపట్టాల్సివుండగా ఇక్కడ మాత్రం పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను తమ పనులకు వినియోగిస్తుండటం అందుకు సంబందిత అధికారులు కాంట్రాక్టర్లకు సహకరిస్తుండటం విడ్డూరం. పట్టణంలో ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం లోపించి డ్రైనేజీ అస్థవ్యస్థమై కంపుకొడుతుండగా తమకవేమీ పట్టనట్లు పారిశుద్ధ్య కార్మికులు కాంట్రాక్టర్లు చేపడుతున్న పనుల్లో నిమగ్నమవ్వ టంలో ఆంతర్య మేమిటో అంతుపట్టని విధంగా తయారైంది.



**కాంట్రాక్టర్ల పనుల్లో నిమగ్నమైన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు**

ఇకపోతే పోలీస్‌స్టేషన్ ప్రక్కన వారి స్థలం దానికి ఆనుకుని ఉన్నటువంటి మైనర్ ఇరిగేషన్ కాలువ పనులను గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ రూ.లక్షలతో చేపడుతున్న క్రమంలో జిల్లా ఎస్పీ, మైనర్ ఇరిగేషన్ ఉన్నతాధికారుల అనుమతులు తీసుకున్నారా.. జనరల్ ఫండ్ రూ.లక్షల్లో కాబట్టి సంబందిత అధికారులు జిల్లా పంచాయతీ అధికా రి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారికి తెలియజేసి టెండర్లకు ఆహ్వా నించారా.. టెండర్లు లేకుండా గ్రాపంచాయతీ అధికారులే స్థానికులకు పను లను అప్పగించవచ్చా.. అన్న విషయాలను అధికారులే బహిర్గతం చేయా ల్సిన అవసరం ఎంతైనావుందని పలువురు వాఖ్యానిస్తున్నారు.

# జగన్ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైంది..!

## - వైసీపీ నేతలు శ్మశానాలను కూడా వదలకుండా ఆక్రమించారు

మడకశిర టౌన్ జనవరి 2 ప్రభాతవార్త,

మడకశిర నియోజకవర్గం రోళ్ళ మండలం గుడ్డ గురికి గ్రామంలో రెవిన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రంలో గతంలో జగన్ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైందని టిటిడి బోర్డ్ సభ్యులు , ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , తెలిపారు , గురువారం రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ :భూ హక్కు కలిగిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం మరియు వన్ బి, అడంగల్, భూ సర్వే, సర్వే నంబర్ల మార్పు, వంటి సమ స్యలను పరిష్కరించాలనే సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలోనూ రెవిన్యూ అధికారులతో రెవిన్యూ సదస్సు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు.గత వైసిపి ప్రభుత్వ పాలనలో రైతుల పాసు పుస్తకాలపై జగన్ ఫోటోలను వేసుకొని ప్రజలు భూ హక్కును కోల్పోయే విధంగా గత ప్రభు త్వం వ్యవహరించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో అలా కాకుం డా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి వ్యవస్థలో నూ ప్రక్షా ళన దిశగా ముందుకు సాగుతూ ఉంటుంద న్నారు. దీర్ఘకాలికంగా రైతులు తమ భూములపై ఉన్న సమ స్యలను అధికారులు శాశ్వ తమైన పరిష్కారం వారికి చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ ,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ,**

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి - రైతులకు కాలవన్న విజ్ఞప్తి

రాయదుర్గం రూరల్, జనవరి 02 ప్రభాతవార్త:

భూ వివాదాలకు చక్కటి పరిష్కారం చూపడానికి ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రైంతాగానికి ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని మెచ్చిరి గ్రామంలో గురువారం ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఎదరవుతున్న పొలం సరిహద్దు, గట్ల సమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టు తిరిగేపని లేకుండా మీ గ్రామాలకు రెవెన్యూ అధికారులు వచ్చి పరిష్కారం సూచించడానికి ప్రభుత్వం సదస్సులు ఏర్పాటు చేస్తోందన్నారు. భూ యజమానులకు సంపూర్ణహక్కు, అధికారులు కల్పించడం కూడా జరుగుతుందన్నారు. రైతుల ఆర్జీల్లో పేర్కొన్న వివరాలు రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. భూముల సబ్ డివిజన్ ఇతరత్ర అంశాలు పరిష్కారం చేస్తారన్నారు. గతంలో భూములు రీ సర్వే జరిగినా సక్రమంగా బాగ పరిష్కారానికి జరగకపోతే రుణాలు పొందడంతో పాటు అమ్మాలన్న, కొనాలన్న ఇబ్బందులు ఎదుర య్యేవన్నారు. సదస్సులు సక్రమంగా ఉపయోగించుకుంటే భూ వివాదాలకు పరిష్కారం లబిస్తుందని ఆశాబావం వ్యక్తం చేశారు. ఇదే నేపథ్యంలో పేదల కోసం సీఎం చంద్రబాబు చేస్తున్న మంచి కార్యక్రమంపై గ్రామాల్లో చర్చ జరగాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఏడునెలల కాలంలోనే ఫింఛన్ రూ.3వేలు నుండి రూ.4వేలకు పెంచారని, వికలాంగుల రూ.3-6వేలు పెరిగిందని వివరించారు. భారత దేశంలో ఏ ప్రభుత్వం ఇంత మొత్తం ఇవ్వడం లేదన్నారు. ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ, ఉగాది నుం డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ పేదలు సుఖ శాంతులతో జీవిం చాలని ఆయన తపన పడు తుంటారని తెలిపారు. కొత్తగా అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఫించన్లు మంజూరు చేయడంతో పాటు వచ్చే ఏడాది పక్కా ఇళ్ల నిర్మాణం జరుగు తుందన్నారు. ప్రతి కుటుంబం పేదరికం నుండి బయటపడాలని సీఎం చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉండటం మనందరం చేసుకున్న అదృష్ట మన్నారు. మరింత మందికి సాయం అంది చడానికి వీలుగా ఈ ప్రభుత్వానికి ఎల్లప్పుడు మీరు తోడు, నీడగా నిలబడాలని కాలవ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ కొండన్న, మండల కన్వీనర్ హనుమంతు, టిడిపి నాయకులు సదాశివరెడ్డి, పాట వెంకటేష్, సోమశేఖర్, హనుమంతు, లచ్చన్న, మనోహర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న ప్రభుత్వ విప్**



**రెవెన్యూ సదస్సులో రైతుల సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం**

# బాలయ్య ఇలాఖాలో వైసిపి కార్యకర్తలపై దాడులు

## - వైసీపీ జిల్లా అధ్యక్షురాలు

హిందూపురం జనవరి 2 ప్రభాతవార్త

బాలకృష్ణ ఎమ్మెల్యేగా ఉన్న ఈ నియోజకవర్గం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు వేధింపులు పెరిగిపోయాయని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ విమర్శించారు. మంగళవారం హిందూపురం సబ్ జైల్లో ఉన్న వైసిపి కార్యకర్తలను ఆమెతో పాటు ఆ పార్టీ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. చిలమత్తూరు మండలం పెద్దన్నపల్లిలో వైసీపీ కార్యకర్తలపై టిడిపి నాయకుడు దాడులు చేసిందే కాక అక్రమ కేసులు బనయించారని అన్నారు. రాష్ట్రంలో శాంతిని కాంక్షిస్తున్నామని ప్రగల్బాలు పలికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హిందూపురం నియోజకవర్గం లో మహిళలపై దాడులు బీసీలపై దాడులు జరుగు తుంటే ప్రశ్నించారా.. అం టూ నిలదీశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ ఎ శివ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగ మణి, మండల కన్వీనర్ రాము, ధనుంజయరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇంచార్జులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షురాలు**

# తాడిపత్రిలో అట్టహాసంగా ప్రారంభమైన కాసం ఫ్యాషన్స్

## - ఆటపాటలతో సందడి చేసి అభిమానులను అలరించిన సినీనటి అనసూయ

తాడిపత్రిటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని నంద్యాలరోడ్డులో ఏర్పాటు చేసిన కాసం ఫ్యాషన్స్ 16వ స్టోర్‌కు గురువారం తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి రిబ్బన్ కటింగ్ చేయగా సినీ నటి అనసూయ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనసూయ మాట్లాడుతూ అధునాతన కలెక్షన్స్‌తో నిత్య నూతన వైరైటీలతో కాసం ఫ్యాషన్స్ పేరు గాంచిందన్నారు. ఈ స్టోర్‌ను తాడిపత్రిలో తాను ప్రారంభించడం ఆనందంగా వుందన్నారు. మాల్‌లోని లేడీస్, కిడ్స్, జెంట్స్ వేర్ అంతా అనసూయ కలియతిరిగి సందడి చేశారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదార్‌నాథ్, కాసం శివప్రసాద్ మాట్లాడుతూ తెలు గు రాష్ట్రాల్లో గత 4 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటి వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో 15 స్టోర్లను ప్రారంభించామన్నారు. మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అధు నాతన ఫ్యాషన్ డిజైన్లను వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన వస్త్రాలను అందిసున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసం ఫణి, కాసం సాయికృష్ణ, కాసం ధీరజ్, డాక్టర్ కాసం ప్రీతం, యాంసాని ప్రశీణ్, పుల్లూరు అరుణ్ కుమార్, వరుణ్, కంచన్ పుల్లారెడ్డి, కాకర్ల రంగనాథ్, కౌన్సిలర్ అరుణ, మట్టిపల్లి జనార్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మొదట సినీతార అనసూయను చూడడానికి ఉదయం నుండి అభిమానులు, పరిసర ప్రాంత యువతీ యువకులు బారులు తీరారు. యువతీ యువకుల కేరింతలతో షాపింగ్‌మాల్ పరిసరాలు సందడి వాతావరణం నెలకొంది.



**జ్యోతిప్రజ్వలన చేస్తున్న సినీ నటి అనసూయ**



**రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి**

# బళ్లారిలో 4 నుంచి కళాకారులచే జిల్లా వైభవం

బళ్లారి, జనవరి02, ప్రభాతవార్త; బళ్లారిలో మొదటిసారిగా జిల్లా కళాకారుల సంఘం ఆధ్వర్యంలో బళ్లారి జిల్లా వైభవం-2025 కార్యక్రమాన్ని ఈనెల 4, 5వ తేదీల్లో స్థానిక జోళదరాశి దొడ్డన్నగౌడ రంగ మందిరంలో జరగనున్నట్లు సంఘం అధ్యక్షుడు యల్లన్నగౌడ తెలిపారు. నగరంలో కన్నడ భవనంలో గురువారం పాత్రికాగోష్టిలో మాట్లాడుతూ జిల్లాలోని సంగీత, నృత్య, నాటక, జానపద గీతాలు తదితర కళలకు సంబంధించి కళాకారుల ప్రతిభా పాటవాలు ప్రదర్శించేందుకు ఈ వేదికను ఏర్పాటు చేసినట్లు, రెండు రోజులపాటు జరిగే జిల్లా వైభవం కార్యక్రమాన్ని బళ్లారి ఎంపీ ఇ.తుకారాం ప్రారంభిస్తారన్నారు. 4న ఉదయం 9 గంటలకు స్థానిక రాఘవ కళా మందిరం నుంచి సుమారు 30 జానపద కళాబృందాలచే సాంస్కృతిక వైభవం బృహత్ ర్యాలీ ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ ర్యాలీ ప్రదర్శనను జిల్లా సీనియర్ కళాకారుడు మసీదపుర సిద్ధరామన్నగౌడ ప్రారంభిస్తారని, రంగ మందిరంలో జరిగే కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి అధ్యక్షత వహిస్తారు ఎమ్మిగనూరు హంపీ సావిర దేవరమఠ వామదేవశివాచార్య కార్యక్రమానికి సాన్నిధ్యం వహిస్తారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారని తెలిపారు. రెండు రోజులపాటు నృత్య ప్రదర్శనలు, సంగీత కచేరీలు, నాటకాల ప్రదర్శన, బయలు నాటకాల ప్రదర్శన, ఇంద్రజాల ప్రదర్శన, కవి-కావ్య-కుంచే ప్రదర్శన, శాస్త్రీయ, సుగమ, జానపద సంగీతం, సామూహిక నృత్యాలు, సంగీతవాయిద్య గోష్టి, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన జరుగుతుందన్నారు. 5న మధ్యాహ్నం 3 గంటలకు ముగింపు కార్యక్రమం జరుగుతుందని, మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహిస్తారన్నారు. వివిధ ప్రముఖులు పాల్గొంటారన్నారు. వివిధ రంగాల్లో సాధకులకు సన్మానం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని కళాకారులందరినీ తమ సంఘంలో సభ్యులుగా చేసుకుని ఆసక్తి గల కళాకారులకు బీమా చేయించే ఉద్దేశ్యం పెట్టుకున్నట్లు వివరించారు. పత్రికాగోష్టిలో ఆదోని వీణ, డా.పంపాపతి ముద్దటనూరు, మంజునాథ్, సుబ్బన్న, నాగన్నగౌడ, వీరేష్ దళవాయి, రమణప్ప భజంత్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారు

## - మీ కొచ్చిన మార్కులు చెప్పుకోవడానికి మాకు సిగ్గుగా ఉంది - మేము చదువుకున్న రోజుల్లో 35 మార్కులు వస్తే ఊరు, వాడ గొప్ప - ఆదునిక కాలంలో 90 శాతం మార్కులు వచ్చినా ఉద్యోగం దొరకని పరిస్థితి - ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

అగళి, జనవరి 2 ప్రభాతవార్త

ఆదర్శ పాఠశాల విద్యార్థులు నూటికి 2..5..3 మార్కులు రావడం ఇది బయటకు చెప్పుకోవడానికి ప్రజా ప్రతినిధులకు సిగ్గుగా ఉందని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి అన్నారు. విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకుంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు కూడా ఆత్మావలోకనం చేసుకుని విద్యను చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. మేం చదువుకునే రోజుల్లో 100కి 35 మార్కులు వస్తే ఊరు, వాడ గొప్ప అని నేటి ఆధునిక ప్రపంచంలో సాంకేతికంగా పురోగాభి వృద్ధి చెం దిన రోజుల్లో నూటికి 90 మార్కులు వచ్చినా ఉద్యోగం వచ్చేది కష్టంగా మారిందన్నారు. నేను జడ్పి చైర్మన్‌గా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో వందల పాఠశాలలను తనిఖీ చేశానని, ఆదర్శ పాఠశాలలో సైతం 540 మంది విద్యార్థులకు గాను 141 మంది గైర్హాజరు అవడం ఈ పాఠశాలలోనే చూసున్నానన్నారు. హాస్టల్‌లో సైతం మొన్న 51 మంది గైర్హాజరయ్యారన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం భోజనంతోపాటు స్కూల్ దుస్తులు, బూట్లు, పుస్తకాలు, అన్ని అందిస్తున్నా మంచి ఫలితాలు మాత్రం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 10 రోజుల తర్వాత మొన్న చూసిన పరీక్ష పేపర్‌నే మళ్లీ ఇంకోసారి పరీక్ష పెట్టాలని ఎమ్మెల్యే ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, ప్రిన్సిపాల్ జాఫర్, ఎంఈఓ భాస్కర్, చంద్రశేఖర్‌నాయుడు, కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపిపి బసవరాజు, కోడిపల్లి రమేష్, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కెంచు యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకు మార్, ప్రధాన కార్యదర్శి జయరామ్, కోడిపల్లి రమేష్, భూతరాజు, షౌకతలి, నరసింహమూర్తి, రంగ, హను మంతరాయ, మాజీ ఎంపిపి నరసిం హప్ప, పాండురంగప్ప, తిప్పేస్వామి, దాసప్ప, సర్పంచు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



**విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే**





**సిబ్బందితో, విద్యార్థులతో ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు**

# బాధ్యతగా పని చేయండి.. వైద్య సిబ్బందికి కాలవ హెచ్చరిక

కణేకల్లు, జనవరి 02 ప్రభాతవార్త:

వైద్యులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకు రావాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు సూచించారు. కణేకల్లు కమ్యూనిటి హెల్త్ సెంటర్లో గురువారం నిర్వహించిన ఆసుపత్రి సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన, ప్రారం భోత్సవం తన చేతుల మీదుగా జరగడం ఎంతో ఆనందా న్నిచిందన్నారు. 30పడకల ఆసుపత్రిలో 29మంది వైద్య సిబ్బంది పనిచేస్తున్నా ప్రజల్లో అవగాహన లోపంతో ఎక్కువ మంది ఉపయోగించుకోలేక పోతున్నారని, ఆందోళన వ్యక్తపరిచారు. మెరుగైన వైద్య సేవలు అందుతాయన్న నమ్మకం, విశ్వాసాన్ని ప్రజలకు కల్పించాలని సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బంది బాధ్యతా యుతంగా పనిచేస్తే రోగుల సంఖ్య తప్పక పెరుగుతుందన్నారు. ఆసుపత్రికి మంచి పేరు వస్తుందన్నారు. వచ్చిన వారిని సిబ్బంది గౌరవిస్తూ మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రజలు వైద్య సేవలు పొందలేకపోతే ప్రభుత్వ సొమ్ము వృథా అవుతుందని హెచ్చరించారు. ఇది తొలి సమావేశం కావడంతో ఎక్కువ లోతుపాతుల్లోకి వెళ్లడం లేదన్నారు. రాబోయే సమావేశాల్లో ప్రగతి నివేదిక, ముందే తెప్పిం చుకుని విశ్లేషిస్తామన్నారు. ప్రజాభిప్రా యాన్ని కూడా పరిగణలోకి తీసుకుని సమీక్ష చేస్తామని గుర్తు చేశారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం చేస్తున్నట్లు తేలితే తప్పక చర్యలు ఉంటాయన్నారు. ఇదే నేపథ్యంలో బాధ్యతాయుతంగా పనిచేసే వారికి అభినందనలు, ప్రోత్సాహం లబిస్తుందని వివరించారు. గత ప్రభుత్వం కంటే మన ప్రభుత్వ ంలో పనితీరు మెరుగైందని ప్రజలు విశ్వసించేలా పనిచేయాలని సూచిం చారు. రాయదుర్గం పట్టణ ఆసుపత్రిలో సమానంగా ఇక్కడ సిబ్బంది, వసతులు, సౌకర్యాలు అందు బాటులో ఉన్నాయన్నారు. కేవలం క్షేత్రసా యిలో అవగాహన కల్పించగలిగితే ఆసుపత్రి రావటానికి ప్రజలు అలవాటు పడతారన్నారు. మొదటి నుండి ఆసుపత్రిలో చూ పించ కుంటే సురక్షిత ప్రసవానికి వీలవుతుందని గర్భిణులకు సూచించారు. ప్రసవం తరువాత బాలింతలు కూడా మంచి ఆరోగ్యం, బిడ్డ సంరక్షణకు అవసరమైన సేవలు పొందవచ్చన్నారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది మరింత మెరుగ్గా అలాగే రాబోయే రోజుల్లో మరింత మెరుగ్గా పనిచేస్తూ ముందుకు వెళ్లాల న్నారు. కష్టపడి ప్రజల మన్ననలు పొందాల న్నారు. ఆసుపత్రి సల హా మండలి సభ్యులు సంపూర్ణ సహాయ, సహకా రాలు అందించాలని కోరారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో అధ్యక్షులుగా కాలవ శ్రీనివాసులు హాస్పి టల్‌లో కన్వీనర్‌గా డాక్టర్ నిరోషమ్మ, నెంబర్‌గా రిటైర్డ్ టీచర్ షేక్‌హుస్సేన్ సాబ్, లలితమ్మ, కే.నాగరాజుని నియమించారు. ఈ కార్యక్రమంలో సలహా మండలి సభ్యులు, వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



**ఆసుపత్రి సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ**



**ఆసుపత్రి కన్వీనర్‌గా ఎన్నికైన డాక్టర్ నిరోషమ**

# జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మీట్ అండ్ గ్రీన్ కార్యక్రమం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



**కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ దంపతులు**







**మొక్కలు అందచేస్తున్న దృశ్యాలు**

అనంతపురం కలెక్టరేట్, జనవరి 2 ప్రభాతవార్త

నూతన సంవత్సరం సందర్బంగా గురువారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మీట్ అండ్ గ్రీన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్‌కు జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఒ ఏ.మలోల, డిప్యూటి కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, కలెక్టర్ కార్యాలయం ఏఒ అలెగ్జాండర్, తదితరుల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేశారు.

మీట్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ దంపతులు నూతన సంవత్సరం కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఒ అశోక్‌కుమార్, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జెడ్‌పి సిఇఒ ఆర్.రామచంద్రరెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్‌బాష, ఐసిడిఎస్ పిడి వనజ అక్కమ్మ, డిటిసి వీర్రాజు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమశాఖ అధికారి పి.తిమ్మప్ప, డిటిడబ్ల్యుఒ రామాంజనేయులు, సర్వే ఏడి రూప్లనాయక్, డిసిఒ అరుణ కుమారి, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఒ వెంకట రమణనాయక్, డిఇఒ ప్రసాద్‌బాబు, డిపిఆర్ఒ గురుస్వామిశెట్టి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్‌రవికుమార్, ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి కళ్యాణి, వివిధశాఖల జిల్లా అధికారులు, కలెక్టర్ క్యాంపు సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొని జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేశారు.

# జిల్లా కలెక్టర్, ఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అమిలినేని



**కల్టెర్‌కు శుబాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 02 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఎస్పీ, జగదీష్‌ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలియజేశారు. ఎస్సార్ కార్యాలయంలో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా కలెక్టర్‌కు అరటిగెల అందచేసిన మండల రైతులు





**కలెక్టర్ వినోద్‌కువార్‌కు అరటిగెల అందచేస్తున్న దృశ్యం**

# నేడు టిడిపి విస్తృతస్థాయి సమావేశం

## - ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జనవరి 2 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గ తెలగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నేడు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమెల్యే మాట్లాడుతూ ..మనంపల్లి రోడ్డులోని పివిఆర్ ఫం క్షన్ హాల్‌లో మధ్యాహ్నం 3 గంట లకు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశానికి టిడిపి మండల కన్వీనర్లు, మం డలపార్టీ నాయకులు, యూనిట్ ఇన్‌చార్జ్ క్లస్టర్ ఇన్‌చార్జ్, భూత్ కన్వీనర్లు, భూత్ కమిటీ, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, పార్లమెంట్ కమిటీ సభ్యులు, నియోజకవర్గ కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ నాయకులు పాల్గొనాల న్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఆరు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి ప్రస్తుతం నియోజక వర్గంలో చేపట్టబోయే అభివృద్ధి, భవిష్యత్తుప్రణాళికపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీపై కూడా సీనియర్ నాయకులకు అవకాశం కల్పించే విధంగా చర్చించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపా రు. విస్తృతస్థాయి సమావేశంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



**సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**

యాడికి, జనవరి 2 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా విస్తారంగా అరటి పంటను పండిస్తున్న రైతులు ఆ అరటిపంట నాణ్యతను తెలుపుతూ గురువారం యాడికి మండల రైతులు తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డితో కలిసి అనంతపురంలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి ఆయనకు అరటిగెలను అందచేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందిని రైతులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.